www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 25 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

# నామినేషన్ల కోలాహలం

**- కడప పార్లమెంట్‌కు 11, రాజంపేటకు17**

**- అసెంబ్లీ స్థానాలకు 107 నామినేషన్లు దాఖలు**

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కోలాహలం మధ్య నడిచింది. నెలకొంది. బుధవారం ఆరవ రోజులో భాగంగా జిల్లాలో భారీ ర్యాలీలు, ట్రాఫిక్ ఆంక్షల, బానాసంచా మధ్య నడిచింది. కడప, అన్నమయ్య జిల్లాల్లో కడప, రాజంపేట పార్లమెంట్ స్థానాలకు 28, అసెంబ్లీ స్థానాలకు 107 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి 11, రాజంపేట పార్లమెంట్ స్థానానికి 17 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి టిడిపి అభ్యర్థి భూపేష్‌రెడ్డి తరుపున రెండు సెట్లు, జై భారత్ నేషనల్ పార్టీ తరుపున పి.ఓబన్న, ఇండి పెండెంట్లుగా సి.నారాయణరెడ్డి, ఇండిపెండెంటుగా సి.గోపాలకృష్ణారెడ్డి, కాకర్ల షణ్ముఖరెడ్డి, రాష్ట్రీయ సమాజ్ దళ్ పార్టీ తరుపున పుత్తా రాంప్రసాద్‌రెడ్డి, జనరాజ్యం పార్టీ తరుపున జి.మోహన్‌బాబు, ఇండిపెండెంట్‌గా బి.ఆశాగ్లోరీ, జైస్వరాజ్ పార్టీ తరుపున పుత్తా నరసింహారెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున ఎ. సురేష్‌కుమార్‌రెడ్డి, నామినేషన్ దాఖలు చేశారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పి.రెడ్డి నరేంద్ర కుమార్‌రెడ్డి, ఇండిపెండెంట్లుగా ఓబయ్యనాయుడు, తుర్లు ఆనంద, కాంగ్రెస్ తరుపున నజీర్‌అహ్మద్, ఇండిపెండెంటుగా బి.జయరామయ్య, గంగసాని శ్రీనివాసులు, జెట్టి నాగరాజు, పి.శ్రీనివాసులు, కస్తూరి శ్రీను, కాంగ్రెస్ తరుపున కొండేటి లీలావతి, బిఎస్పీ తరుపున అబ్బవరం యుగేంద్ర, జైభారత్ పార్టీ తరుపున బత్తల రమ ణయ్య, వైసిపి తరుపున పెద్దిరెడ్డి లక్ష్మీదివ్య, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అభ్యర్థి మాడా రాజా, కాంగ్రెస్ అభ్యర్థిగా గాజుల భాస్కర్, కాంగ్రెస్ అభ్యర్థిగా మహ్మద్‌ఇస్మాయిల్ నామినేషన్లు 2లో

నామినేషన్ దాఖలు చేస్తున్న కడప వైసిపి అభ్యర్థి అంజాద్‌బాషా

నామినేషన్ దాఖలు చేస్తున్న కడప టిడిపి అభ్యర్థి మాధవి

నామినేషన్ దాఖలు చేస్తున్న రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

## నేడు పులివెందులలో
# వైఎస్.జగన్ నామినేషన్

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి గురువారం పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. ఉదయం 7:45 గంటలకు సిఎం తన నివాసం నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ చేరుకుని ప్రత్యేక విమానం ద్వారా 9.05 గంటలకు కడప ఎయిర్ పోర్ట్ చేరుకుంటారు. హెలికాప్టర్ ద్వారా 9:40 గంటలకు పులివెందులలోని భాకరాపురం హెలిపాడ్‌కు చేరుకుంటారు. 10:00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని 15 నిమిషాల పాటు మాట్లాడుతారు . తర్వాత రోడ్డు మార్గం ద్వారా 11:25 గంటలకు స్థానిక ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేస్తారు. తర్వాత 11:45 గంటలకు పట్టణంలోని తన నివాసానికి చేరుకుని కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. 12 25 గంటలకు బాక్రాపురంలోని హెలిపాడ్‌కు చేరుకొని 1:10 గంటలకు కడప ఎయిర్పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి ప్రత్యేక విమానంలో గన్నవరానికి బయలుదేరుతారు.

## నేడు రాజంపేట, రైల్వేకోడూరుకు
# చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాక

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్/రైల్వేకోడూరు**

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం, జనసేన పార్టీ అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ గురువారం రాజంపేట, రైల్వేకోడూరుకు రానున్నారు. తిరుపతి విమా నాశ్రయం నుంచి వారివురు హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు రాజంపేటకు చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం రైల్వే కోడూరులో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఇద్దరూ తిరుపతి విమానాశ్రయానికి చేరుకుని తిరుగు ప్రయాణం కానున్నారు. ఈ మేరకు రెండు పార్టీలకు చెందిన నాయకులు సభల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆయా చోట్ల ఏర్పాట్లను నాయకులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, బాలసుబ్రమణ్యం, ముక్కా రూపానందరెడ్డి, ఆరవ శ్రీధర్ పర్యవేక్షించారు.

## పిల్లల సమగ్ర అభివృద్ధికే
# వేసవి శిక్షణ

**- వైఎస్ఆర్ జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ**

బాలోత్సవంలో మాట్లాడుతున్న డిఇఒ అనురాధ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

చిత్రలేఖనం అభ్యుదయ గీతాల శిక్షణ లాంటి సహ పాఠ్యాంశం పిల్లల సమగ్ర అభివృద్ధికీ సహకరిస్తాయని వైఎస్ఆర్ జిల్లా విద్యా శాఖాధికారి అనురాధ అన్నారు. బుధవారం మున్సిపల్ హైస్కూల్ మెయిన్‌లో కడప బాలోత్సవ కమిటీచే ఈనెల 24 నుంచి మే 10 వరకు నిర్వహించే ఉచిత శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణను వినియోగించుకోవాలని కోరారు. బాలోత్సవం నాయకులు, రిటైర్డ్ ఎంఇఒ నాగమునిరెడ్డి మాట్లాడుతూ చదువులతో ఇంతకాలం కుస్తీలు పట్టిన పిల్లలకు ఆటవిడుపు 2లో

**సిఎం వస్తున్నారని అడుగడుగునా ఆంక్షలు** 2లో

**జగన్‌మోహన్‌రెడ్డికి పులివెందులలో ఓటమి తప్పదు** 6లో

**మేడేను జయప్రదం చేయండి** 8లో

అశ్వవాహనంపై కోదండ రాముడు 8లో

# నామినేషన్ల కోలాహలం ..

**(మొదటిపేజీ తరువాయి)** దాఖలు చేశారు. కడప జిల్లాలోని అసెంబ్లీ నామినేషన్ల వివరాలను పరిశీలిస్తే కడప అసెంబ్లీకి వైసిపి అభ్యర్థిగా ఎస్‌బి అంజాద్‌బాషా, టిడిపి అభ్యర్థిగా రెడ్డప్పగారి మాధవి, టిడిపి తరుపున ఆర్.శ్రీనివాసులరెడ్డి, పులి వెందుల టిడిపి అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథరెడ్డి, టిడిపి అభ్యర్థిగా మారెడ్డి రామ్‌రెడ్డి, మరోసెట్ పేరుతో మారెడ్డి రామ్‌రెడ్డి, ఇండిపెండెంట్‌గా ఎ.వెంకటలక్ష్మీరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ తరుపున వై.బి, చిన్నఎరికలరెడ్డి, బిఎస్పీ తరుపున బెల్లం ప్రవీణ్ కుమార్, రెవెల్యూషనరీ సోషలిస్టు పార్టీ తరుపున ఎ.విజయకు మార్‌రెడ్డి, సూపర్‌రేంజర్స్ పార్టీ తరుపున కె.విసర్వోత్తమరెడ్డి, రాడి కల్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున ఎ.రవితేజరెడ్డి, ఇండిపెండెంట్ గా టి.రాఘవరెడ్డి, కాంగ్రెస్ తరుపున ఎం. ధ్రువకుమార్‌రెడ్డి, రాష్ట్రీ య జనతాదళ్ పార్టీ అభ్యర్థిగా లింగాల రామలింగారెడ్డి, జన సహా యకశక్తి పార్టీ తరుపున మాడెం పుష్పనాథ్‌రెడ్డి, బద్వేల్ అసెంబ్లీ తరుపున ఇండిపెండెంట్‌గా పసుపుల బాలకృష్ణ, బిజెపి అభ్యర్థులుగా బొజ్జ అరుణరాజి, బొజ్జ రోశన్న, కమలాపురం అసెంబ్లీ ఆర్‌ఎస్‌పి తరుపున పి.వెంకటరామిరెడ్డి, ఇండిపెండెంట్‌గా జి.మధుసూదన్‌రె డ్డి, జమ్మలమడుగు అసెంబ్లీకి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపు న ముద్రబోయిన నాగభూషణం, సమాజ్‌వాదీ పార్టీ తరుపున ఎద్దుల రమేష్, ఇండిపెండెంటుగా సింగంరెడ్డి శివసుబ్బారెడ్డి, మూలింటి కృష్ణతేజ, జైభారత్ నేషనల్ పార్టీ తరుపున దంపెట్ల శ్రీనివాసులు, బిజెపి తరుపున చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కాంగ్రెస్ తరుపున పాముల బ్రహ్మానందరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు, మైదుకూ రులో కాంగ్రెస్ తరుపున గుండ్లకుంట శ్రీరాములు, టిడిపి తరుపున పుట్టా రవికుమార్‌యాదవ్, టిడిపి తరుపున పుట్టా సుధాకర్‌యాదవ్, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక తరుపున మీసాల నాగమునెయ్య, నవరంగ్ పార్టీ తరుపున మహబూబ్‌బాషా, మహాజన రాజ్యం పార్టీ తరుపున ఎల్లుగాళ్ల రాజేష్, ఇండిపెండెంటుగా శివరామకృష్ణారెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీకి మరో తొమ్మిది నామినేషన్లు దాఖలు చేశారు.

అన్నమయ్య జిల్లాలో రాయచోటి అసెంబ్లీకి టిడిపి తరుపున మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బిఎస్‌పి తరుపున బి.ఆంజనేయులు, వైసిపి తరుపున శివలలిత, ఇండిపెండెంటుగా పి.వెంకటరమణ, కాంగ్రెస్ తరుపున షేక్ అల్లాబకష్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తరుపున షేక్ శపాబుల్‌బాషా, జాతీయ జనసేన పార్టీ తరుపున షేక్ జిలానీబాషా, రైల్వేకోడూరు అసెంబ్లీకి ప్రజాఅధికార పార్టీ తరుపున మాదిగ రంగయ్య, వైసిపి తరుపున కొరముట్ల శ్రీని వాసులు, జనసేన తరుపున అరవ శ్రీధర, అరవ శ్రీధర్, ఇండిపెండె ంట్లుగా కోడూరు రాంబాబు, బియ్యాల శంకరయ్య, కాకి లక్ష్మీనరేష్, అంబటి శివయ్య, చోడవరం సుబ్బనరసయ్య, భారత చైతన్య యువ జన పార్టీ తరుపున రెడ్డిపాకు మహేష్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండి యా తరుపున మందపల్లి శ్రీనివాసులు, నవరంగ్ పార్టీ తరుపున అరవ శ్రీధర్, జైభీమ్‌రావ్ భారత్ పార్టీ తరుపున తమిడ్‌తాటి సుధా మాధవి, జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ తరుపున దార్ల గౌతమ్‌కుమార్, సమాజ్‌వాదీ పార్టీ తరుపున నగరిపాటి విజయ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. రాజంపేట అసెంబ్లీకి ఇండిపె ండెంట్లుగా రేనాటి రాఘవేంద్రవర్మ, పూల విజయభాస్కర్, షేక్ మహ్మద్‌ఆదిల్, కొండా శ్రీనివాసులు, విశ్వనాథనాయక్, భారత చైత న్య యోజన పార్టీ తరుపున కొండా శ్రీనివాసులు, లింగం నాగేశ్వర రావు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి షేక్ సయ్యద్‌షాషబ్బీర్ ఆలాంఖాద్రి, టిడిపి తరుపున సుగవాసి బాలసుబ్రమణ్యం, సుగవాసి సునీ త నామినేషన్ దాఖలు చేశారు. పీలేరు అసెంబ్లీకి టిడిపి తరుపున నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, నల్లారి అమరనాథరెడ్డి, కాంగ్రెస్ తరుపున బాలి రెడ్డి సోమశేఖర్‌రెడ్డి, జై భారత్ పార్టీ తరుపున ఎం.విజయ కుమార్, మదనపల్లి అసెంబ్లీకి బిఎస్‌పి తరుపున రాసింటి నరసిం హులు, వైసిపి తరుపున నిస్సార్‌అహ్మద్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండి యా తరుపున ఎ.కృష్ణయ్య, రెడ్డికాంగ్రెస్ తరుపున మల్లెల పవన్ కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లి అసెంబ్లీకి 10 నామినేషన్ దాఖలు చేశారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధికే..

**(మొదటిపేజీ తరువాయి)** అని, పిల్లల మనోవికాసానికీ ఉపయోగపడుతుందని చెప్పారు. బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ వేసవిలో నిర్వహించే శిక్షణ ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో శివరామ్, షామీర్ బాష, వెంకట్రమ రాజు, వెంకటేశ్వర్లు, సుందరయ్య, మహేశ్, డ్రాయింగ్ మాస్టర్లు పవన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, సంగీత మాస్టర్ వెంకటేశ్వర రావు, మామిడి బాబు, డాక్టర్.చంద్ర ప్రసాద్, కరిముల్లా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

'పది' మూల్యాంకన పారితోషికం

# వెంటనే చెల్లించాలి : యుటిఎఫ్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

2024 మార్చిలో నిర్వహించిన పదో తరగతి పరీక్షలు, ఏప్రిల్‌లో నిర్వహించిన మూల్యాంకన విధుల పారితోషికం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పారితోషికం, ఏప్రిల్ లో జరిగిన మూల్యాంకన విధుల పారితోషికం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. బుధవారం డిఇఒ కార్యాలయంలో పరిపాలనాధికారి మునీర్‌ఖాన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి రెగ్యులర్, సార్వత్రిక పరీక్షలు మార్చిలో జరిగాయని, ఏప్రిల్‌లో మూల్యాంకనం చేశారని తెలిపారు. వాటికి సంబంధించిన పారితోషకం ఉపాధ్యాయులకు ఇంకా చెల్లించడంలో జాప్యం చేయడం తగదన్నారు. పదవ తరగతి పరీక్షల ఫలితాలు వెలుబడినప్పటికీ పరీక్షల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. గత సంవత్సరానికి సంబంధించిన చెల్లింపులు కూడా అరకొరగా జరిగాయని, వాటిని పరిశీలించి డిఇఒ వెంటనే చొరవ తీసుకుని పారితోషికం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు సుజాత రాణి, రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్య మేరీ, ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గోపీనాథ్, నాయకులు దేవదత్తం, హసీనా భాను పాల్గొన్నారు.

డిఇఒ కార్యాలయ ఎఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

# మలేరియా నిర్మూలనే లక్ష్యం : డిఎంహెచ్ఒ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

దేశంలో మలేరియా నిర్మూలనే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ పని చేస్తుందని డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 2027 నాటికి మలేరియా పూర్తిగా దూరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 'మంరిత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పోరాటాన్ని' ఉధృతం చేద్దాం' అనే నినాదంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజలకు అవగాహన కల్పిస్తుందని చెప్పారు. దోమలు వృద్ధి చెందకుండా, లార్వా దశలోనే, ఫ్రైడే డ్రైడే సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. చెత్త దిబ్బలను, నీరు నిలువ, మురుగు నీరు పారుదల లేకుండా, డ్రైనేజి పేరుకు పోయిన కాలువలను యాప్‌లో అప్‌లోడ్ చేసి పంచాయతీ సెక్రటరీలు, మునిసిపాలిటీ వారి ద్వారా క్లియర్ చేయిస్తున్నామని తెలిపారు. మలేరియా దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో సబ్ యూనిట్ ఆఫీసర్స్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మలేరియా వ్యాధిపై చిత్రలేఖనం, ఉపన్యాస, మౌఖిక పరీక్షలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారని పేర్కొన్నారు. జిల్లా మలేరియా అధికారి మనోరమ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నాగరాజు

# పునాదిరాళ్లకే 'ఉక్కు' పరిమితం

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

ప్రభుత్వాలు మారుతున్నా కడప ఉక్కు పరిశ్రమ తలరాత మారడం లేదని పునదిరాళ్లకే పరిమితమైందని, నిర్మాణం ఏప్పుడో అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివకుమార్ ప్రశ్నించారు. బుధవారం స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ జిల్లా ప్రజల, ఇక్కడి యువత ఆశా స్వప్నం అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కడప ఉక్కు ఆంధ్ర రాష్ట్రానికి చట్టబద్ధంగా కేంద్రం కేటాయించినప్పటికీ ఒక్క శాతం కూడా పనులు జరుగలేదన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రులు మూడు శిలాఫలకాలు వేసిన చరిత్ర దేశంలో ఏదైనా ఉందంటే అది ఒక కడప ఉక్కుకే దక్కుతుందన్నారు. అందులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకమని చెప్పారు. ఒక్క పరిశ్రమకు రెండుసార్లు టెంకాయ కొట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదిన్నరలోపు మొదటి దశ పనులు ప్రారంభిస్తామన్న హామీ గడిచిన ఐదు సంవత్సరాలైనా కనీసం కాంపౌండ్ వాల్, రోడ్డు కనెక్టివిటీ పనులు కూడా పూర్తి కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమపై శీతకన్ను వేసిందన్నారు. గడిచిన పార్లమెంటు సమావేశాలలో ఒక్క రూపాయి కూడా కడప ఉక్కు కేటాయించకుండా ఇక్కడి ప్రాంత ప్రజలను మోసం చేసిందన్నారు. ఇక్కడి యువత ఉద్యోగ అవకాశాలు లేక గల్ఫ్ లాంటి దేశాలకు వలసలు పోతున్నారన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్ప లేదన్నారు. ఉన్న ఉక్కు పరిశ్రమపై స్పష్టత ఇవ్వకుండా కేంద్రంతో అనధికార పొత్తుతో దోబూచులాడుతుందన్నారు. కడప ఉక్కు పరిశ్రమపై కేంద్రాన్ని ఇప్పటికైనా అధికార ప్రతిపక్ష పార్టీలు నిలదీసి స్పష్టమైన హామీ ఇవ్వాలని లేకుంటే ఎన్నికలలో యువత ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో పట్టణ నాయకులు నాగేంద్ర పాల్గొన్నారు.

# సిఎం వస్తున్నారని..అడుగడుగునా ఆంక్షలు

## - సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పులివెందుల అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేయడానికి గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా పట్టణంలో అడుగడుగునా ఆంక్షలు విధించారు. వీధిలో నుంచి రోడ్డుపైకి వాహనాలు రాకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. పోలీసుల భద్రత మధ్య వై.ఎస్.జగన్ నామినేషన్ వేయనున్నారు. సభా ప్రాంగణాన్ని కలెక్టర్ విజయరామరాజు, ఎస్‌పి సిద్దార్థ్‌కౌశల్, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లపై ఎస్‌పి పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణంలో భారీగా పోలీసులు మోహరించారు.

పట్టణంలో ఏర్పాటు చేసిన బారికేడ్లు

# అంగన్వాడీ కేంద్రాల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

జమ్మలమడుగులోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు ఉక్కపోతతో అల్లాడుతున్నారని, చిన్నారులతోపాటు పనిచేసే సిబ్బందికి కనీస వసతులు లేవని వెంటనే ఫ్యాన్లు, వసతులు కల్పించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ కోరారు. బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో వసతులు కల్పించాలని సిడిపిఒ రాజేశ్వరికి వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాల్లో కనీసవసతులు లేక చిన్నారులు, సిబ్బంది చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయన్నారు. కనీసం సీలింగ్ ఫ్యాన్లు లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాగే కొనసాగితే వారందరికీ వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఐసిడిఎస్ అధికారులు చొరవ తీసుకొని జమ్మలమడుగు ప్రాంతంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఎయిర్ కూలర్లు, సీలింగ్ ఫ్యాన్లులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన సిడిపిఒ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నరేంద్ర, చౌడయ్య. పాల్గొన్నారు.

# వైసిపికి పట్టం కట్టండి

**జమ్మలమడుగు రూరల్ :** వచ్చే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని ఎస్. ఉప్పలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైన్నారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండ వసారి జగనన్న అవకాశం కల్పించారని కోరారు. ప్రతి ఒక్కరు తనకు, ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పంచాయతీ రాజ్ పాత్ర కీలకం

**కడప అర్బన్ :** వివిధ అభివృద్ధి పనులలో పంచాయతీరాజ్ ఇంజినీర్ల పాత్ర కీలకమని ఇంటాక్ కడప జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఇంటాక్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీర్లు మరింత అంకితభావంతో పనిచేసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామచంద్రారెడ్డి, డివిజనల్ ఇంజినీర్ మురళి, అసిస్టెంట్ ఇంజినీర్ వీరాంజ నేయరెడ్డిని సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కొండూరు జనార్దన రాజు, లయన్ వి. గౌరీశంకర్, ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, కల్లూరు బాలఎల్లారెడ్డి, డా. వెల్లాల వెంకటేశ్వరాచారి, ముఖేశ్, డి.ఎస్. తాహిన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించండి

**కడప అర్బన్ :** కడప నియోజకవర్గ ప్రజలు మరోసారి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా కోరారు. బుధవారం భారీ ర్యాలీ మధ్య ఎమ్మెల్యేగా నామినేషన్ వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. శ్వాస ఉన్నంతవరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. సిఎం స్థాయిలో మన జిల్లా వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఉండటం వల్ల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

నిందితుడిని అరెస్టు చూపుతున్న పోలీసులు

## మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కలకడ

మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామ కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే దారిలో ఉన్న పటాన్ సయ్యద్ బాషా కిరాణా షాపు నిర్వహించుకుని జీవించే వాడని తెలిపారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం 9 గంటలకు కలకడ ప్రభుత్వ ఆస్పత్రి రోడ్డులో ఉన్న పటాన్ సయ్యద్‌బాషా కిరాణా షాపు వద్ద ముళ్ళ పొదలలో 50 మద్యం బాటిళ్లు ఉన్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని సయ్యద్‌బాషాను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం..

బి.కొత్తకోట : అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిఐ సూర్యనారాయణ కథనం మేరకు

స్వాధీనం చేసుకున్న మద్యం ప్యాకెట్లు, కారు

వివరాలు...బడికాలపల్లి బార్డర్ చెక్ పోస్ట్ వద్ద తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా కర్ణాటక వైపు నుండి ఒక ఇన్నోవా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో కర్ణాటక మద్యం, 17 టెట్రా ప్యాకెట్లు, హైవార్డ్స్ చీర్స్ విస్కీ 47 మద్యం ప్యాకెట్లను గుర్తించినట్లు తెలిపారు. పిటిఎం మండలం, కాట్నగల్లు పంచాయతీకి హరి అనే వ్యక్తిని అదుపులో తీసుకున్న ఐదుగురు వాహనం నుంచి పారిపోయారని తెలిపారు. వాహనాన్ని, మద్యం ప్యాకెట్లను సీజ్ చేసి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరికి శిక్ష

పుల్లంపేట :2013 సంవత్సరంలో జరిగిన హత్యాయత్నం కేసులో మండల పరిధిలోని శ్రీధర్‌రెడ్డి, దేశి బోయిన శ్రీనివాసులు అనే ఇద్దరికి కోర్టు శిక్ష ఖరారు చేసినట్లు ఎస్ఐ రఘురాం తెలిపారు. 2013 సంవత్సరంలో దాడి కేసును విచారించిన రాజంపేట ఎఎస్‌జె కోర్టు బుధవారం ముద్దాయిలకు రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ.20వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

## నేడు ఆర్‌టిసి బస్సు రూట్లు మార్పు : డిఎస్‌పి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పులివెందులకు వస్తున్న సందర్భంగా భద్రత దృష్టిలో వుంచుకొని, ఆర్‌టిసి బస్సుల రూటు మార్పినట్లు పులివెందుల డిఎస్‌పి వినోద్ కుమార్ తెలిపారు. గురువారం ఎన్నికల నామినేషన్ కార్యక్రమానికి సిఎం వస్తున్న సందర్భంగా పులివెందులటౌన్ లోకి వచ్చిపోయే ఆర్‌టిసి బస్సులు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయ్ హోమ్స్ రింగ్ రోడ్, కదిరి రింగ్ రోడ్, అంబకపల్లి రింగ్ రోడ్, పార్నపల్లి రింగ్‌రోడ్, ముద్దనూరు రింగ్ రోడ్ మీదుగా ఆర్‌టిసి బస్టాండ్‌కు వెళతాయని తెలిపారు. పట్టణంలోకి వచ్చి వెళ్లే ఇతర ప్రయివేట్ వాహనాలు కూడా పై రింగ్ రోడ్ల మీదుగా వెళ్ళవలసిందిగా కోరారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక ప్రొద్దుటూరు లోని కొర్రపాడు రోడ్డులో రమణ మహర్షి స్కూల్ ఎదురుగా నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని, అవి దాటిన తర్వాత రెండు ఉన్నాయని వాటికి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని రాయలసీమ పరిరక్షణ సంఘం ముల పాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లకు ఎటువంటి కంచెలు లేవని, అన్నీ రోడ్డుపైనే ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఇదే రోడ్లో తిరుగుతూ ఉంటారన్నారని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. కొర్రపాడురోడ్డులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని అన్నారు. సంవత్సరం క్రితం ఎలక్ట్రికల్ డిఇకి రాయలసీమ పరిరక్షణ సంఘం నుంచి వినతి ఇచ్చామని, కానీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల చాలా చోట్ల ప్రమాదాలు జరిగాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదం జరిగినప్పుడే అధికారులు స్పందిస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డుకు అనుకోని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

# ఉదయం టిడిపిలోకి..సాయంత్రం వైసిపిలోకి..

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నిమ్మనపల్లి మండలం ముష్టూరు గ్రామం చల్లావారిపల్లెకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఉదయం టిడిపిలో చేరి సాయంత్రానికి తిరిగి వైసిపిలో చేరారు. బుధవారం మండల టిడిపి నాయకులు చల్లావారి పల్లెలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ సమక్షంలో వైసిపి నాయకులు ఆకుల వెంకటరమణ, మక్బుల్‌బేగ్, ఆదెన్నలు టిడిపిలో చేరారు. వైసిపి మండల నాయకులు తమను పట్టించు కోవడంలేదని, పార్టీ కార్యక్రమాల సమాచారాలను తెలపడం లేదని మనస్తాపంతో టిడిపిలో చేరినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వైసిపి మండల కన్వీనర్ సదాశివరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ముష్టూరు సర్పంచ్ చంద్రాయుడు, చల్లావారి పల్లె సీనియర్ నాయకుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను తెలుసు కొని, వారిని బుజ్జగించి తిరిగి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి నాయకులు వైసిపి శ్రేణులను మభ్యపెడుతూ వారికి ఇష్టం లేకున్నా ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఎవ్వరూ పార్టీని వీడే ప్రసక్తే లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మద్, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించు కుంటా మని తెలిపారు. కలిసి కట్టుగా పనిచేసి వైసిపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామన్నారు.

# తంబళ్లపల్లి ఉత్కంఠకు తెర

## - జయచంద్రారెడ్డికి టిడిపి బి.ఫారం

ప్రజాశక్తి-ములకలచెరువు

త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డికే టిడిపి బి.ఫారం ఇవ్వడంతో నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు, ప్రజల ఉత్కంఠకు తెరపడింది. టిడిపి,జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పారిశ్రామికవేత్త దాసరిపల్లి జయచంద్రారెడ్డిని తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా అధిష్ఠానం ఎంపిక చేసిం ది. గత కొద్దిరోజులుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బి.ఫారం ఇచ్చే విషయంలో టిడిపి అధినేత చంద్రబాబు ఆలస్యం చేయడం, దీనికి తోడు తంబళ్లపల్లి నియోజకవర్గం నుంచి టిడిపి టిక్కెట్‌ను ఆశిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, పారిశ్రా మికవేత్త కొండా నరేంద్రలు తెలుగుదేశం పార్టీ టికెట్ తమకు కేటాయించాలని ప్రయత్నాలు చేస్తూ టిడిపి ప్రధాన కార్యాల యం వద్ద తిష్ట వేయడంతో బి.ఫారం ఇచ్చే విషయంలో ఆలస్యం చేస్తూ వచ్చింది. టివిలు, పత్రికలలో తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి స్థానాన్ని మారుస్తున్నట్లు ప్రచారాలు జోరుగా కొనసా గాయి. తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి అధిష్ఠానం బి.ఫారం ఎవరికి ఇస్తుందని టికెట్ ఎవరికి కేటాయి స్తుందనే విషయంలో ఇటు టిడిపి శ్రేణులలో, ప్రజలలో ఉత్కంఠ నెలకొంది. బుధవారం టిడిపి అధిష్ఠానం ఎంపిక చేసిన దాసరిపల్లి జయచంద్ర రెడ్డికి టిడిపి ప్రధాన కార్యాలయం నుంచి బి.ఫారం అందించడంతో దాసరిపల్లి జయచంద్రారెడ్డి పోటీలో నిల స్తున్నట్లు ఖరారైంది. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం ఉత్తేజం నెలకొంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాకుళంలో ఉన్న చంద్రబాబు ను జయ చంద్రారెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడులు కలిశారు. తనపై నమ్మకం ఉంచి టిడిపి టికెట్ కేటాయించి, బి.ఫారం ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలి పారు. నియోజకవర్గంలో అందరి సహకారంతో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోస్తానని చెప్పారు.

చంద్రబాబు నుంచి బి.ఫారం అందుకుంటున్న జయచంద్రారెడ్డి

# ప్రాంగణ ఎంపికల్లో 23 మందికి ఉద్యోగాలు

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ ప్రసాద్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్డు, ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆల్ట్రస్ట్ టెక్నాలజీస్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో బుధవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు.ఈ డ్రైవ్‌లో 65 మంది ఫైనల్ ఇయర్, పూర్వ విద్యార్థులకు రాత పరీక్ష,గ్రూప్ డిస్కషన్, హెచ్ ఆర్ తదితర రౌండ్లు నిర్వహించగా 25 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అందించారు. వీరికి 2.3 లక్షల వార్షిక వేతనం లభి స్తుందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్, హెచ్‌ఓడి.అనిల్ కుమార్, ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్స్ బి.రాజేంద్ర,లోకేష్‌లు అభినందించారు.

మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

## లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వీడాలి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సహకారంతో పాలీసెట్, ఏపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షలకు గత నెలరోజులు గా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ 10వ తరగతి తరువాతనే విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకోవడంతోనే లక్ష్య సాధన మొదలవుతుందని అన్నారు. లక్ష్య సాధన మార్గంలో ఎదురయ్యే ఒడిదుడుకులను అధిగమించి, నిర్లక్ష్యాన్ని వీడినప్పుడే విజయం విద్యార్థి చెంతకు చేరుతుందని అన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలకు తక్కువ సమయం అయినప్పటికీ విద్యార్థులకు పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చి సహకరించిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులను శిక్షణకు పంపిన తల్లిదండ్రులకు, వేదికను ఇచ్చిన ప్రధానోపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు పోలేరమ్మ తిరుణాల

పెద్దమండ్యం: మండలంలోని కలిచెర్లపంచాయతీలోని పోలేరమ్మ జాతర గురువారం రాత్రి నిర్వహించనున్నట్లు నిర్వాహులు కడప సుధాహర్‌రెడ్డి, కడప మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి అమ్మవారుకలిచెర్ల నుంచి పుట్టినిల్లు అయినా మిట్ట మాండపల్లికి వెళ్లి తరువాత గురువారం పోలేరమ్మ గుడికి వస్తుందని తెలిపారు. ఆరోజు తిరుణాల రాత్రి సమయంలో జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహాభారత నాటకం , అధిక సంఖ్యలో చాందిని బండ్లు ఏర్పాటు చేస్తారని తెలిపారు. తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ చెన్నకేశవ పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుణాలకు బెంగళూరు, మదనపల్లి, రాయచోటి, కదిరి ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలివస్తారని చెప్పారు.

## ఘనంగా ముగిసిన గంగమ్మ జాతర

గాలివీడు : మండల పరిధిలోని గాలివీడులోని ఏటిగడ్డలో వెలసిన ఆసర్ల గంగమ్మ జాతర ప్రశాంతంగా ముగిసింది. 14 చాందిని బండ్లతో దేవాలయం చుట్టూ ప్రదర్శనలు చేశారు. తూముకుంట పెద్ద గొడుగ రాకతో పర్యాటకుల విశేషంగా పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం కల్లిపాటుతో జాతర ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ వెంకటప్రసాద్ గట్టి పోలీస్ బందో బస్తు నిర్వహించారు. గురువారం ఎరంపల్లి ఆసర్ల గంగమ్మ జాతర, పేరంపల్లి గ్రామంలోని ఆసర్ల గంగమ్మ జాతర రాత్రి చాందిని బండ్లతో ప్రదర్శన చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఎద్దుల బండ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## మారెమ్మ జాతరను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలోని 49వ డివిజన్ ఆలంఖాన్‌పల్లె గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ దేవత 20వ వార్షికోత్సవం జయప్రదం చేయాలని ఆలయ పూజారి రామాయణం ప్రకాష్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. 27వ తేదీ పూజ కార్యక్రమాలతో జాతర మొదలవుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి అమ్మవారి గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు. 28వ తేదీ ఉదయం నుంచి అమ్మవారికి బోనాలు మొక్కులు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. 28వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో దాతలు సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో మొదటి బహుమతి ఆలంఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి కుమారులు మన్మోహన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డిలు రూ.60 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. రెండో బహుమతి ముని కుమార్ రెడ్డి రూ.40 వేలు అందించినట్లు పేర్కొన్నారు.మూడవ బహుమతి రాఘవరెడ్డి బ్రదర్స్ రూ.30 వేలు అందించినట్లు తెలిపారు. నాలుగవ బహుమతి అవలూరు రామకృష్ణారెడ్డి ధర్మపత్ని వారి కుమారులు రూ.20 వేలు, ఐదవ బహుమతి నారాయణరెడ్డి రూ.10 వేలు, ఆరవ బహుమతి సంగటి నరసింహారెడ్డి రూ .5వేలు బహుమతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ జాతరకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

# జోరుగా ప్రచారాల హోరు

## 'పది'లో సత్తాచాటిన 'రాయలసీమ' విద్యార్థులు

**ప్రజాశక్తి-గాలివీడు**

వై.యశస్విని(591) వై.కల్పన(591)

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాయలసీమ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి తెలిపారు. ఇద్దరు విద్యార్థులు 600 మార్కులు గాను 591 మార్కులు సాధించిన మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని అన్నారు. గత యేడాది రాయలసీమ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని ఈ ఏడాది కూడా వై.కల్పన 600 మార్కులకు 591, వై.యశస్విని 591 మార్కులు సాధించారని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను కరస్పాండెంట్ అభినందించారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన 'సిద్దార్థ'

**ప్రజాశక్తి-కలికిరి**

అరవింద్ నాయుడు(575) కార్తీక్(564)

పదవ రగతి పరీక్ష ఫలితాలలో సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అతుత్యత్తమ ఫలి తాలు సాధించారు. 2023-24 విద్యా సంవత్సరంలో 25 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 23 మంది అత్యుత్తమ ఫలితాలు సాధించి 98 శాతం ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించారు. 575 మార్కులతో అరవిందనాయుడు మొదటి స్థానం సాధించగా, 564 మార్కులతో కార్తీక్ రెండవ స్థానం, 544 మార్కులతో పవన్ మూడవ స్థానాన్ని సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పాంశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అధిరోహించగలరని కొనియాడారు.

## వైసిపి ముమ్మర ప్రచారం

**ప్రజాశక్తి-తంబళ్లపల్లి**

మండలంలోని ఎర్రసానిపల్లె పంచాయతీలో సర్పంచ్ సుగుణమ్మ ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గెలుపు కోసం ప్రజా ప్రతినిధులు నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. మూలపల్లి ఎర్ర ముద్దువారి పల్లె, ఎర్రసానిపల్లె, ఒక్కవారిపల్లె, ఎగువ మూట్రవారిపల్లె లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి పెట్టారు. పిల్లల భవిష్యత్తు కోసం మరో మారు వైసిపిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధితోపాటు మిథున్ రెడ్డి కుటుంబీకుల కృషితో తంబళ్లపల్లి నియోజకవర్గం కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందన్నారు. నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. అమ్మఒడి పథకం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలను చక్కగా చదివించుకుంటున్నారని అన్నారు. నెలనెలా ఇంటి వద్దకే పింఛన్ అందు తుండటంతో వృద్ధులు సంతోషంగా ఉన్నారని అన్నారు. పెట్టుబడి సాయం కింద రైతులకు యేటా రూ.13,500 అందిస్తూ, రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమై ఎరువులను అందిస్తున్నారని అన్నారు. ఇటువంటి సంక్షేమ పథకాల సక్రమంగా కొనసాగాలవంటే మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలంతా ఆలోచించి ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. మరింత అభివృద్ధి కోసం మరో మారు రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, సింగల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు భద్ర, కరీముల్లా, శంకర్ రెడ్డి మోహన్ రెడ్డి, డిజె. వెంకటరమణారెడ్డి, షాదిక్ , కో-ఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, కరీం పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు

ఆకేపాటిని గజమాలతో సత్కరిస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

## జగన్‌ను మళ్లీ సిఎంను చేసుకుందాం

**ప్రజాశక్తి-వీరబల్లి**

రానున్న ఎన్నికల్లో వైసిపికి అండగా నిలిచి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంను చేసుకుందామని ఎంపి రాజ్యసభ సభ్యులు రఘునాథరెడ్డి, వైసిపి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి, వైసిపి యువ నాయకుడు మదన్‌రెడ్డిలు కోరారు. బుధవారం మండలంలోని తాటిగుంటపల్లి పంచాయితీ, మాజీ ఎంపిపి విజయభాస్కర్ రెడ్డి, మదన్ రెడ్డి, ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, యువ నాయకుడు వీరనాగిరెడ్డి, ఎంపిటిసి పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో షికారు పాలెం, కొత్తపల్లి, తాటిగుంటపల్లి, సీతంపేట, గ్రామాల్లో ప్రచారం చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ లక్ష్మయ్య గృహప్రవేశానికి హాజరై అక్కడ విందు భోజనం స్వీకరించి కార్యకర్తలతో మాట్లాడారు. యువకులు, స్థానికులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, సైతం ప్రచారంలో పాల్గొన్నారు. మళ్లీ వచ్చేది వైసిపి పభుత్వమేనని ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, ఎంపీగా మిథున్‌రెడ్డి మళ్లీ వచ్చి స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిపి విజయభాస్కర్ రెడ్డి, మదన్‌రెడ్డి, వీరనాగిరెడ్డి, ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్ గోపీనాథ్‌రెడ్డి, ఎంపిటిసి పురుషోత్తంరెడ్డి, మాజీ ఎంపిటిసి సీతారా మరాజు, జెఎసి కన్వీనర్ నరేష్‌స్వామి, సీతంపేట వెంకట రాజు, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి, కిషోం రెడ్డి, వంగిమళ్ళ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, వైసిపినాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలను అందిస్తున్న జునైద్‌బాషా

## తండ్రి గెలుపునకు తనయుడి ప్రచారం

**రామసముద్రం :** మండలంలోని ఉలపాడు, మూగవాడి పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌కుమర్ గౌడ్ ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా తనయుడు జునైద్‌బాషా ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి గతంలో మదనపల్లి నియోజకవర్గంలో శాసనసభ్యులుగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. తన తండ్రి ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సు కోరుకుంటారని తెలిపారు. గతంలో నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ ఎన్నికల్లో మరో మారు తన తండ్రిని గెలిపించి ప్రజా సేవకు అవకాశం కల్పించాలని ప్రజలను అభ్యర్తించారు. టిడిపి సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు కలసి కట్టుగా పనిచేసి మదనపల్లి నియోజకవర్గంలో ఉమ్మడి పార్టీ జండా ఎగరవేయలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శివశంకర, మాజీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్ మోదీ, నారేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరుతున్న చల్లావారిపల్లె వాసులు

## టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

**ప్రజాశక్తి-నిమ్మనపల్లె**

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చల్లావారిపల్లెలోఎన్నికల ప్రచారాన్ని టిడిపి మాజీ మండల అధ్యక్షులు రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్‌జె.వెంకటేష్ పాల్గొన్నారు. చల్లావారిపల్లెలో టిడిపి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి నుంచి పలువురిని టిడిపిలోకి ఆహ్వానించారు. చల్లావారిపల్లెకు చెందిన వైసిపి సీనియర్ వైసిపి నాయకులు ఆకుల వెంకటరమణ, మక్బుల్‌బేక్, ఆదెన్నలు టిడిపిలో చేరారు. మండలంలోని నాయకులు తగిన ప్రాధాన్యం, గుర్తింపు ఇవ్వలేదని, వైసిపి పార్టీ కార్యక్రమాలకు మండల నాయకుల నుంచి కనీస సమాచారం కూడా అందించడం లేదని, కార్యకర్తల బాధలను పట్టించుకోవడంలేదని మనస్థాపం చెంది టిడిపిలో చేరినట్లు తెలిపారు. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ రమణ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మాత్రమే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయగలుగుతుందని అన్నారు. చల్లావారిపల్లెలో అధికంగా ఉన్న బలిజ, ముస్లిం వర్గాలకు వైసిపి ప్రభుత్వం న్యాయం చేయలేదని ముఖ్యంగా బలిజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. గతంలో చంద్రబాబు బలిజలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తే జగన్మోహన్‌రెడ్డి దానిని తొలగించారని అన్నారు. బలిజలకు, ముస్లింలకు రాజకీయంగా అవకాశాలు కల్పించడంలో వైసిపి పార్టీ ఘోరంగా విఫలమైందని తెలిపారు. రాయలసీమలో అత్యధిక నియోజకవర్గాలలో బలిజ కులస్తులు ఎక్కువగా ఉన్నారని, కానీ ఒక్క అసెంబ్లీ సీట్లు కూడా బలిజలకు వైసిపి పార్టీ కేటాయించలేదన్నారు. చిత్తూరులో ఉన్న ఒక్క సీటు కూడా తీసివేసారని తెలిపారు. బలిజలకు న్యాయం చేసింది టిడిపి, జనసేన పార్టీ మాత్రమేనని తెలిపారు. పవన్‌కల్యాణ్ జనసేన పార్టీ పెట్టినందున ప్రభుత్వం కాపులందరినీ శత్రువులుగా చూస్తోందని, ముస్లిం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటుందని పేర్కొన్నారు. దుల్హన్ పథకంకు నిబంధనలు విధించారని, మైనారిటీలు దుల్హన్ పథకానికి అనర్హులుగా మిగిలిపోయారన్నారు. మైనార్టీలను విదేశీ విద్యకు దూరం చేశారని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే తిరిగి మైనారిటీలకు పథకాలన్నిటినీ ప్రవేశపెడతారని పేర్కొన్నారు. మదనపల్లెలో షాది మహల్ పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 15 సంవత్సరాలుగా మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే లేకపోవడంతో అభివృద్ధిలో లోటు కనిపిస్తుందని, వచ్చే ఎన్నికలలో టిడిపి పార్టీ అభ్యర్థి షాజహాన్‌భాషాను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల మిని మేనిఫెస్టోలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదివరకే సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి, వారి ఆర్థిక అభివృద్ధికి, యువతకు ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యతను కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త టిడిపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మేష రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు రమణ, రఫీ, రెడ్డప్ప, ఆస్పత్రి కమిటీ మాజీ చైర్మన్ శ్రీపతి, జగదీష్, సుధాకర, జయన్న, ఖాసీం ఖాన్, చంద్రాయుడు, జొన్న చంద్ర, టెలిఫోన్ రెడ్డప్ప, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపితోనే సంక్షేమ పథకాలు

**ప్రజాశక్తి-చాపాడు**

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసిపి అధికారంలోకి రావాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అయ్యవారిపల్లె, తిమ్మాయిపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసిపికి పట్టం కడితే సంక్షేమ పథకాలు తిరిగి అందుతాయని అన్నారు. వైసిపిని ఆదరించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరు తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్షుమయ్య, మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, జెఎసి మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు శాంతరాజు, జయ రామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, పివి.రమణారెడ్డి, వినయ్ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి రమాదేవి, మాదవ్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, ప్రసాద్, కిషోర్‌కుమార్‌రెడ్డి, గంగులయ్య, మహేశ్వర్‌రెడ్డి, రామాంజనేయులరెడ్డి, రమేష్‌రెడ్డి, శివ, ఎల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న నాగిరెడ్డి

## కూటమి బూటకపు హామీలను నమ్మొద్దు : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

బూటకపు హామీలతో అధికారంలోకి రావాలని టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా వస్తున్నాయని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి దారకనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పాశం వీధిలో వైసిపి శ్రేణులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పాలన జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు.ఈ ఐదేళ్ల కాలంలో కులమత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేశామని గుర్తు చేశారు. వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పాలనలో సరికొత్త ఒరవడిని సృష్టించారని కొనియాడారు. సంక్షేమ పథకాలు యధావిధిగా మీ ఇంటికి చేరాలంటే మరోసారి జగన్‌ను సిఎం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. నియోజకవర్గం ఈ ఐదేళ్ల కాలంలో ఏవిధంగా అభివృద్ధి జరిగిందో ప్రజలు చూశారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందని అన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే తంబళ్లపల్లి రూపురేఖలు మార్చామని అన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. తనకు మరో అవకాశం కల్పించే తంబళ్లపల్లెను అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ సిఆర్.చిన్నికృష్ణ, మాజీ ఉప సర్పంచ్ మాలిక్, ప్రభుత్వ ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్‌రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్‌బాషా, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డి, సచివాలయ కన్వీనర్ జివి.రామకృష్ణ, వరప్రసాద్, శెట్టిపల్లి రమేష్ రెడ్డి, ఎస్ఎస్ ఫయాజ్, నక్క సంతోష్, జెఎసి శ్రీనివాసులు, కంచి శ్రీకాం త్, నరసింహ నాయుడు,రఫీ, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, సద్దాం, అభిలాష్‌రెడ్డి, బోయవీధి మంజు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ద్వారకనాథ్‌రెడ్డి

కె.విజయ్‌చరణ్ (600/594)

## 'టికెఆర్ జీవన జ్యోతి' విజయదుందుభి

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

2023-24 పదవ తరగతి ఫలితాలలో టికెఆర్ జీవన జ్యోతి హైస్కూల్ విద్యార్థి విజయదుందుభి మోగించాడని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గురుశేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చి కె. విజయ్ చరణ్ అనే విద్యార్థి 594 మార్కులతో జమ్మలమడుగు తాలూకాలోనే అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించాడని అన్నారు. మొట్ట మొదటి సారిగా తాలూకా చరిత్రలోనే ప్రతి గ్రూపు సబ్జెక్టులలో 100కు 100 సాధించిన ఏకైక విద్యార్థిగా విజయ్ చరణ్ చరిత్ర సృష్టించడన్నారు. 594 మార్కులు జమ్మలమడుగు తాలూకాలో ఇదే ప్రథమం అన్నారు. ఇంకో విద్యార్థి డి మనోజ్ ప్రేమ్ కుమార్ కూలీ కుటుంబం నుండి వచ్చి 581 మార్కులతో పాఠశాల 2వ స్థానంలో నిలిచారు. 500 కు పైగా 19 మంది విద్యార్థులు, 500 లోపు ఏడుదురు విద్యార్థులతో పాటు 99 శాతం మంది ఉత్తీర్ణుల య్యారన్నారు. ఈ సందర్భంగా జీవనజ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి, కరస్పాండెంట్ అమర్నాథ్‌రెడ్డి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారన్నారు.

## మహిళలే కాంగ్రెస్‌ను గెలిపిస్తారు

**వేంపల్లె :** మహిళలే కాంగ్రెస్ పార్టీని అఖండమైన మెజార్టీతో గెలిపిస్తారని పిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం అన్నారు. ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. మాట తప్పడం - మడమ తిప్పడం జగన్ దినచర్య అన్నారు. నమ్మించి మోసగించడం జగన్ నైజం అన్నారు. సిఎం జగన్ మహిళలను నమ్మించి మోసగించడం మరి దారుణం అన్నారు. అధికారంలోకి రాకముందు మద్యపాన నిషేధం అంటూ అధికారంలోకి వచ్చాక మద్యపాన నిషా పథకాన్ని అమలు చేస్తున్నాడని చెప్పారు. మద్యం కోసం ఆడ వారి తాలిబొట్లును తాగు బోతులు తాకట్టు పెడుతున్నారని చెప్పారు. నకిలీ మద్యంతో మందు బాబుల ఆరోగ్యం నాశనం అవుతున్నట్లు చెప్పారు. అందువల్ల మహిళల పుస్తేలు తెగి పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికరత కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. మహిళలు ఆలోచించి మహిళ సాధికారత కోసం వైసీపీ ప్రభుత్వాన్ని గుర్తించుకొని కాంగ్రెస్ పార్టీని గెలింపించుకొని జగన్ రెడ్డి పాలను ఓడించాలి కోరారు.

## శ్రీకాంత్ వ్యాఖ్యలు సిగ్గుచేటు

**వేంపల్లె :** బ్రాహ్మణులకు టిడిపి ప్రభుత్వం ఏమి చేయలేదని వైసిపి నాయకులు జ్వాలాపురం శ్రీకాంత్ మాట్లాడడం సిగ్గుచేటని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రావు అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా బ్రాహ్మణులకు గుర్తించి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత టిడిపిదే అన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు తర్వాత ఆర్థికంగా బ్రాహ్మణులు ఎదిగేందుకు వివిధ పథకాల ద్వారా లబ్ది చేకూరిన విషయం మరిచి పోవడం దారుణం అన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో కార్పొరేషన్ పరిస్థితి ఏమిటో బ్రాహ్మణులకు అందరికీ తెలుసు అన్నారు. తప్పుడు ప్రకటనలు మానుకోవాలని సూచించారు.

# సివిల్స్ ర్యాంకర్ హరిప్రసాద్ రాజుకు సన్మానం

### - తల్లిదండ్రులే స్ఫూర్తి : హరిప్రసాద్ రాజు

హరిప్రసాద్‌రాజును సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

నగరంలోని బాలాజీ నగర్‌కు చెందిన కడుమూరి హరి ప్రసాద్‌రాజు ఇటీవల విడుదలైన సివిల్స్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. యుపిఎస్‌సి ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో ఆల్ ఇండియా 475వ టాప్ ర్యాంక్ సాధించారు. హరిప్రసాద్ రాజు చిన్నతనంలోని తండ్రిని కోల్పోయారు. తల్లి పర్యవేక్షణలో క్రమశిక్షణతో పెరిగారు. అక్క, చెల్లి ఉన్నారు. అక్క చందన ప్రియ బి.టెక్ పూర్తి చేశారు. చెల్లి సాధన వర్మ కర్నూల్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి గోల్డ్‌మెడల్ సాధించారు. హరిప్రసాద్ విద్యాభ్యసం 5వ తరగతి వరకు భాష్యంలో కొనసాగింది. 6వ తరగతి నాగార్జున స్కూల్‌లో పూర్తి చేశారు. 7వ తరగతి రవీంద్రభారతి స్కూల్‌లో చదివారు. గుంటూరు భాష్యం వారు మెరిట్ టాలెంట్ నిర్వహించగా అందులో హరిప్రసాద్ ఉత్తమ ప్రతిభ చూపించారు. దీంతో వారు 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివించారు. ఇంటర్ తరువాత ఎం.సెట్ పరీక్ష రాయగా ఎపిలో 63వ ర్యాంక్, తెలంగాణలో 74వ ర్యాంక్ సాధించారు. విద్యాభ్యాసంలో ఎన్‌టిఎస్‌ఇ, కెవిపివై స్కాలర్ షిప్స్ కూడా పొందారు. ఐఐటిలో 240వ ర్యాంక్ సాధించారు. తరువాత ఎస్ఎస్ఎ, గ్రూప్-1 పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వాటికి వెళ్లకుండా సివిల్స్ లక్ష్యంగా ముందుకు వెళ్లారు. ఐఐటి ఖరక్‌పూర్‌లో బి.టెక్‌లో కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశారు. క్యాంపస్ ఎంపికల్లో బెంగుళూరులోని మైక్రోసాఫ్ట్ కంపెనీలో ఏడాది రూ.50లక్షల వేతనంలో ఉద్యోగం పొందారు. సివిల్స్ లక్ష్యంగా ఉన్న హరిప్రసాద్ రాజు కష్టపడి చదువుతూ రెండవ ప్రయత్నంలో సివిల్స్‌లో ర్యాంక్ సాధించారు. తల్లి వెంకటసుబ్బమ్మ పాతకడప జడ్‌పి హైస్కూలో హిందీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశ్వభారతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సివిల్ ర్యాంకర్‌ను ఘనంగా సన్మానించి, కెక్ కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా విశ్వభారతి మాట్లాడుతూ తమ పాఠశాలలో పని చేసి ఉపాధ్యాయురాలి కుమారుడు సివిల్స్‌లో ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. సివిల్స్ ర్యాంకర్ హరిప్రసాద్ రాజు మాట్లాడుతూ తల్లిదండ్రులే స్ఫూర్తిగా తాను ముందుకు వెళ్లానని చెప్పారు. సివిల్స్‌లో ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పాతకడప హైస్కూల్ ఉపాధ్యాయులు తనకు చేసిన సన్మానం మరువలేనిదన్నారు.

# గంజాయికి కేరాఫ్‌గా కడపను మార్చారు

### ఐదేళ్ల అవినీతి, భూ మాఫియాపై చర్యలు తప్పవు
### - కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవి

ప్రజలకు అభివాదం తెలియజేస్తున్న మాధవి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

వైసిపి ఐదేళ్ల పాలనలో గంజాయికి కేరాఫ్‌గా కడపను మార్చారని కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి మండిపడ్డారు. ఎన్‌డిఎ కూటమి కడప అసెంబ్లీ అభ్యర్థిగా మాధవి బుధవారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం సెవెన్ రోడ్స్ వద్ద ఏర్పాటుచేసిన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. వచ్చేనెల 13న జరిగే ఎన్నికల్లో కడప నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని, గెలుపును చంద్రబాబుకు బహుమతిగా ఇస్తానని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలు అధికారం ఇచ్చింది దోచుకొని, దాచుకోవడానికే అన్నట్లు వైసిపి నేతలు అవినీతి, అక్రమాలు, భూమాఫియాలతో చేతులు కలిపి, ప్రభుత్వ భూములు, ప్రయివేటు వ్యక్తుల జాగాలు ఖాళీ చేశారని విరుచుకుపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటిసారిగా భూమాఫీయాపై విచారణ జరిపించి, అంతు చూస్తామని ఆమె హెచ్చరించారు. వైసిపి పాలనలో అవినీతి, అక్రమాలు, గంజాయి రాజ్యమేలిందని చెప్పారు. జగన్ పరిపాలనారాహిత్యంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. యువతకు ఉపాధి చూపలేక పోయారని, వైసిపి నేతలకు భూ దందాలు, సెటిల్మెంట్ లతో వచ్చే రాబడే ముఖ్యమన్నారు. వైసిపి నాయకులు తనపై విమర్శలు చేయడానికి ఏమీ లేవని, వారిలా భూ దందాలు, ఆక్రమణలు, సెటిల్మెంట్లు తాను ఇప్పుడు, ఎప్పుడు చేయనని పేర్కొన్నారు. కడప అభివృద్ధి తన ముఖ్య లక్ష్యం అన్నారు. సిద్ధవటంకు చెందిన వ్యక్తి కడప ఎమ్మెల్యేగా పోటీ చేయలేదా, జగన్ తల్లి విశాఖలో పోటీకి నిలబడలేదా అని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. నాణ్యమైన రోడ్లు, అందరికీ వైద్యం, ఐదు లక్షల ఉచిత బీమా, బుగ్గ వంక వాగు అభివృద్ధి, యువతకు ఉపాధి, వీధి వ్యాపారులకు అండ, మంచినీటి సమస్య తీర్చి, స్వచ్ఛ కడపగా తీర్చి దిద్దుతానని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారని, కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**ప్రజాశక్తి -ఖాజీపేట**

ఎపి అభివృద్ధి చెందాలంటే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని, ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోలోని పత్తూరు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీ ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, టిడిపి నాయకులు జానకిరామ్‌నాయుడుతో కలిసి ఇంటింటా వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ప్రజలు పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పిచ్చి నాయుడు, పుల్లయ్య నాయుడు, రమేష్ నాయుడు, నాయబ్ రసూల్, రామ సుబ్బ నాయుడు, బ్రహ్మ నాయుడు, సందీప్ నాయుడు, ముద్దు కృష్ణ నాయుడు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రచారం చేస్తున్న వైఎస్.కొండారెడ్డి

## సంక్షేమం కోసం వైసిపిని గెలిపించాలి

**చక్రాయపేట :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని, సంక్షేమం కోసం వైసిపిని గెలిపించాలని చక్రాయిపేట మండల ఇన్‌ఛార్జి వైఎస్. కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కుప్పం పంచాయతీ కొండుగారుపల్లె బలిజపల్లెలో ఎస్.వి. సతీష్ కుమార్‌రెడ్డి కుమారుడు రోహన్‌నాగిరెడ్డి, వైఎస్ రాహుల్‌రెడ్డి, సర్పంచ్ గంగయ్యతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీలకు కులాలకు అతీతంగా ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందింది అనే విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో మం డల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజులరెడ్డి, గండికోవూరు సర్పంచ్ మోపురి కిరణ్ కుమా ర్‌రెడ్డి, ఎంపిటిసి ఇందుకూరు శ్రీనివాసులు, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి చెన్నారెడ్డి, చక్రాయపేట సర్పంచ్ అర్షద్ బాషా, నెరుసుపల్లె సర్పంచ్ వెంకటసుబ్బయ్య ఎంపిటిసిలు, సర్పంచులుపాల్గొన్నారు.

## 'పది'లో సత్తా చాటిన 'ప్రభుత్వ' విద్యార్థులు

**ప్రజాశక్తి-చెన్నూరు**

మండలంలోని ఐదు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో తమ సత్తా చాటారు. చెన్నూరు జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలల తస్లీమా భాను 566, మార్కులు సాధించగా మండలంలోని కొండపేట హై స్కూల్ విద్యార్థి ప్రత్యూష 554, మహేశ్వరి 548 మార్కులు సాధించారు. మండలంలోని రామనపల్లి హైస్కూల్‌లో శివ మనోజ్ఞ 549 మార్కులు తెచ్చుకుని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మండల వ్యాప్తంగా 341 మంది విద్యార్థులు పరీక్షల్లో రాయగా 298 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ పద్మ నాభం తెలిపారు. చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 107 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 80 మంది ఉత్తీర్ణత సాధించారు. చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 59 మంది పరీక్షలు రాయగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. కొండపేటలో 29 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 28 మంది పాసయ్యారు. చిన్న మాచుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 17 మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణత సాధించారు. రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 41 మంది పరీక్షలు రాయగా 37 మంది ఉత్తీర్ణత సాధించారు. **584 మార్కులు సాధించిన ప్రణతి** మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన తిప్పలూరు రమాదేవి, రమణ కుమార్తె ప్రణతి పదో తరగతి ఫలితాల్లో 600/584మార్కులు సాధించి మండలంలో మొదటి ర్యాంకుగా నిలిచింది. కడప నారాయణ స్కూల్ పదో తరగతి చదివింది. విజేతలను తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, గ్రామస్తులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

## లిటిల్ స్కాలర్స్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాశక్తి - మైదుకూరు**

పదవ తరగతి ఫలితాలలో స్థానిక లిటిల్ స్కాలర్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరెస్పాండెంట్ ఎ.వెంకట రామిరెడ్డి తెలిపారు. ఎస్ మనోజ్ కుమార్ రెడ్డి 594 మార్కులు సాధించి మైదుకూరు పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన జి అమృత 587 మార్కులు, ఎస్ హరిప్రియ 586 మార్కులు సాధించారని తెలిపారు.580 పైన మార్కులు 14 మంది, 570 పైన మార్కులు 24 మంది లిటిల్ స్కాలర్స్ విద్యార్థులు సత్తా చాటారన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## 'పది'లో మెరిసిన 'గోపీకృష్ణ' విద్యార్థులు

**ప్రజాశక్తి-ప్రొద్దుటూరు**

పదో తరగతి ఫలితాల్లో గోపీకృష్ణ ఉన్నతపాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. టి.మహాలక్ష్మి 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించారు. అలాగే యన్.సాకేత్ రఘు రామకశ్యప్ 587,షేక్ అప్సానా 580, పి.కళ్యాణ్ 578 ,పి.గీతాశ్రీ 569, కె.మునిచరణ్‌తేజ్ 552 సాధించారు. పాఠశాలలోని 30 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించారు. మంచి మార్కుల సాధించిన విద్యార్థులకు కరెస్పాండెంట్ కృష్ణప్రదీప్‌రెడ్డి, ప్రిన్సిపల్ గంగయ్య, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాశక్తి- కడప అర్బన్**

ప్రకాష్ నగర్‌లోని జెఎస్‌ఒఎస్. ఆర్గనైజేషన్‌లో నిత్యావసర సరుకులు కొరత ఉందని సమారిటన్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు భరత్‌కు సమాచారం అందించగా ఆయన స్పందించి వెంటనే రూ. 10 వేలు విలువగల నిత్యవసర సరుకులు బుధవారం అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు భరత్ మాట్లాడుతూ సమాజ సేవ చేయడానికి ఎల్లవేళలా ముందుండాలని తెలిపారు. మనం వేల, వంద రూపాయలతో సేవ చేయలేకపోయినా కనీసం మన వంతు సహాయంగా సమాజానికి ఏదో రకంగా సేవ చేయాలని కోరారు. అలా చేసిన నాడే సమాజాభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో భాగమైనందుకు తనకెంతో ఆనందంగా ఉందని జెబివిఎస్ . ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు, ఎన్ఎస్-ఎస్. వాలంటీర్ అశోక్ అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ఆర్గనైజేషన్‌లో ఉన్న 70 మంది పిల్లలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తులసిరెడ్డి

## కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా : పిసిసి

**జమ్మలమడుగు రూరల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం రాహు కేతువులుగా దాపురించాయన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయకుండా పోలవరం పూర్తి చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల, అరాచక, అవినీతి, ఆంధ్ర ప్రదేశ్ గా మారిందన్నారు. హస్తం గుర్తు మీద ఓట్లు వేసి కడప పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ షర్మిలారెడ్డిని, జమ్మలమడుగు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పాముల బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అవినీతి రహిత పాలన సాధ్యమవుతుందన్నారు నియోజకవర్గంలో మంచి పరిపాలన ఉంటుందన్నారు ఓసారి కాంగ్రెసుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

# జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి తప్పదు

- పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తాం
- ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు ఒరిగిందేమీ లేదు
- ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు బిటెక్ రవి, భూపేష్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న బిటెక్‌రవి, భూపేష్‌రెడ్డి

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి స్వేచ్ఛ వాతావరణంలో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేసుకునే విధంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని పులివెందుల టిడిపి అభ్యర్థి బిటెక్ రవి, కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల అసెంబ్లీ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అలియాస్ బీటెక్ రవి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుమునుపు పులివెందులలోని టిడిపి కార్యాలయం నుండి అశేష జనవాహిని మధ్య పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ టిడిపి కార్యాలయం నుంచి పార్లపల్లె సర్కిల్ రాఘవేంద్ర థియేటర్, పూలంగళ్లు, పాత బస్టాండ్, పాత ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ర్యాలీ కొనసాగింది. అనంతరం మీడియా పాయింట్ వద్ద వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలో జగన్ పతనం ప్రారంభమైందని పేర్కొన్నారు. ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రాణాలొడ్డి పాటుపడతామని, పులివెందుల ప్రాంత ఓటర్లు తమ ఓటు హక్కును నియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. పులివెందుల ప్రాంత రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి రైతులకు డ్రిప్పు పరికరాలు కానీ, పంటల బీమా కానీ, పరిహారం కానీ ఈ ఐదేళ్ల కాలంలో ఏనాడైనా రైతులకు అందించారా అని వారు ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి సవాల్ విసిరారు. కానీ బాబాయ్ హత్య కేసును జగన్మోహన్ రెడ్డి 2019లో వాడుకొని ప్రతిపక్షాలే మా బాబాయిని హత్య చేశారని తనపైన, మాజీ మంత్రి ఆదినారాయణ పైన తన సొంత పత్రిక, ఛానల్లో ప్రచురించారని చెప్పారు. ముఖ్యమంత్రి అయిన తరువాత వివేకా హత్య కేసును ఎందు ఛేదించలేదని ప్రశ్నించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పులివెందుల ప్రాంత ప్రజలు ఆలోచించి టిడిపికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లు ను కోరారు.

విద్యార్థిని అభినందిస్తున్న సిఐ

## 'పది'లో సత్తా చాటిన సాయి గౌతమ్‌రెడ్డి

**ప్రజాశక్తి - కొండాపురం**

ఇటీవల విడుదలైన పదవ తరగతి పలితాలలో కొండాపురం పట్టణానికి చెందిన సాయి జ్యోతి ఫోటో స్టూడియో యజమాని ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, పావణి కుమారుడు సాయి గౌతంరెడ్డి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించారు. కొండాపురం సిఐ వి. వేణుగోపాల్ సాయి గౌతమ్ రెడ్డిని అభినందించారు. నేటి బాలలే రేపటి పౌరులని, పట్టుదలతో చదివి భవిష్యత్తులో అనేక విజయాలు సాధించి , దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఎస్ఐ యోగేంద్ర శంకర్ రెడ్డి, నాగేంద్ర, రమణ పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతుల మహోత్సవం

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

మండల పరిధిలోని పి. బొమ్మేపల్లిలో ఘనంగా జ్యోతుల మహోత్సవం నిర్వహించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు జ్యోతుల మహోత్సవం సాగింది. ఈ సందర్భంగా జ్యోతుల నిర్వాహకులు గుణకనపల్లి లక్ష్మి రెడ్డి, వెంకటరామిరెడ్డి, రమేష్ రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబం కొనేళ్ల నుంచి గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి దేవికి జ్యోతులు ద్వారా పూజలు నిర్వహిస్తున్నామన్నారు. వీటి ద్వారా తమ కుటుంబంతో పాటు గ్రామానికి మంచి జరగాలని వారు తెలిపారు. అనంతరం చౌడేశ్వరి దేవాలయం వద్ద అన్నదానం నిర్వహించారు.

## కౌన్సిలర్ జ్ఞానప్రసూనకు ఘన నివాళి

**జమ్మలమడుగు రూరల్ :** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కౌన్సిలర్ వంగల జ్ఞాన ప్రసూన సోమవారం రాత్రి తమిళనాడు రాష్ట్రం చెన్నైలో అనుమాన స్పదంగా మరణించారు. బుధవారం తెల్లవారుజామున జమ్మలమడుగుకు మృత దేహం తీసుకొచ్చారు. ఈ విషయం తెలిసుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ వంగల నాగేంద్ర యాదవ్ ఇంటి వద్దకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి సీనియర్ నాయకులు వంగల నాగేంద్ర కుమార్తె జమ్మలమడుగు 4వ వార్డు కౌన్సిలర్ వార్డ్ కౌన్సిలర్ వంగల జ్ఞాన ప్రసూన చిన్న వయసులోనే మృతిచెందడం బాధాకరమన్నారు. ఆమె మృతికి పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి కుమారుడు పొన్నపురెడ్డి వెంకట శివారెడ్డి, బడిగించల చంద్రమౌళి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఓటు వేసే ముందు ఆలోచించండి

**ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్**

నియోజకవర్గంలోని ఓటర్లు ఓటు వేసే ముందు ఒకసారి ఆలోచించి ఓటు వేయాలని జై భారత్ నేషనల్ పార్టీ జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి దంపెట్ల శ్రీని వాసులు యాదవ్ తెలిపారు. బుధవారం నామినేషన్ అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలే ఉన్నారని చెప్పారు. బడుగు బల హీన వర్గాల వారందరికీ న్యాయం జరగాలంటే బిసి అభ్యర్థి అయిన తనను గెలిపించాలన్నారు.

# ప్రచారాల హోరు

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ బద్వేల్ అభ్యర్థి విజయజ్యోతి

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలి

**ప్రజాశక్తి- పోరుమామిళ్ల**

నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి పేర్కొన్నారు. బుధవారం ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వైశ్య బజార్, ముస్లిం కోట వీధులలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటవేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. కడప ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలారెడ్డికి ఓటు వేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు రూ. 8333 ప్రతినెల ఇస్తుందన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్, వృద్ధులకు, వితంతవులకు రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేల పింఛను ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అన్వర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సిపిఐ పార్టీ నాయకులు కేశవ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి బాలసుబ్బయ్య, చిన్న రాంరెడ్డి వెంకటరామిరెడ్డి, మద్దిలేటి పాల్గొన్నారు

## దొరసానిపల్లెలో 'రాచమల్లు' ప్రచారం

**ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక పొద్దుటూరు రూరల్ పరిధిలోని దొరసానిపల్లెలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. . ఆయన ఇంటింటికి వెళ్లి వైసిపి అందించిన సంక్షేమ పథకాలు, ప్రొద్దుటూరులో చేసిన అభివృద్ధిని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో కడప పార్లమెంటు అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డి, ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థిగా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి, సర్పంచ్ ఆరవ ఈశ్వరమ్మ,ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, అరవ మునివర, బలరామిరెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరాచక పాలనను తరిమికొడదాం 'వరద'

**ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** రాష్ట్రంలో అరాచక పాలనను చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని పరిపాలన చేతకాని నాయకులను తరిమికొడదామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజల రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాల్టీ పరిధిలోని 39వవార్డు పఠాన్ కళాశాల, హనుమాన్ నగర్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదరాజులు రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలను సర్వ నాశనం చేశారని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అనుభవం చంద్రబాబు నాయుడుకు ఉందని అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని సరిదిద్దగల సమర్థుడు చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇ.వి. సుధాకర్‌రెడ్డి, పగిడాల దస్తగిరి, దేవగుడి వేణుగోపాల్‌రెడ్డి స్థానిక నాయకులు చంగా సిద్దయ్య, బొర్రా రామాంజనేయులు, చెన్న శ్రీను, చింపిరి రమణ, మల్లేష్, రామసుబ్బయ్య, కొండయ్య, చంద్రశేఖర్, శివ, లక్షుమయ్య, చంద్ర, చెన్నా, రంగనాయకులు, కుండా లక్షుమయ్య, వెంకటరాముడు, నాగార్జున పాల్గొన్నారు.

## 200 మంది ఆటో డ్రైవర్లు టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

టిడిపి నాయకత్వాన్ని బలపరుస్తూ కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, 5వ వార్డ్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, రాజుపాలెం మాజీ జడ్‌పిటిసి వెల్లాల భాస్కర్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు పాత బస్టాండ్‌లోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు చెంద్రాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలో ఆటో డ్రైవర్లకు మొండి చేయి మిగిలిందని, పెరిగిన డీజిల్ పెట్రోల్ రేట్లతో సతమతమవుతూ దుర్భర జీవితాలు గడిపామని, ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులలో అటు రాష్ట్రంలోనూ, ఇటు నియోజకవర్గంలోనూ టిడిపి అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని, రానున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగిన వరదకు తమ యూనియన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో వి ఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, చల్ల రాజగోపాల్ యాదవ్, నల్లబోతుల నాగరాజు, జనసేన నాయకులు జిలాన్ పాల్గొన్నారు. టిడిపి కండువా కప్పుకున్న వారిలో యూనియన్ ముఖ్య నాయకులు గురుమూర్తి, దేవదాసు, జయరామిరెడ్డి, బాబు, వెంకటపతి, వెంకటరాయుడు, ప్రసాద్ రెడ్డి, రామాంజనేయులు, వెంకటేశ్, చెన్నకేశవ, చోటు ఉన్నారు.

## 'పుట్టా' సమక్షంలో 60 కుటుంబాలు

**మైదుకూరు :** మైదుకూరు మండలం మిట్టమానుపల్లె పంచాయతీ కేశవపురానికి చెందిన వైసిపి నాయకులు చాగంరెడ్డి రమణరెడ్డి, శీను వాసుల రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మిట్టమానుపల్లెకి చెందిన మూలే శంకర్‌రెడ్డితో పాటు సుమారు తదితరులు దాదాపు 60 మంది ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్మిన కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటానని, వారికి ఏ కష్టం వచ్చినా చూసుకుంటానని అందరూ కలిసి వచ్చే ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమయ్య, రామ చంద్ర నాయుడు, చీకిరి వెంకట సుబ్బయ్య, పెద్ద ఓబులేసు, సాంబ, మల్లిఖార్జున, నాగయ్య, నారాయణ, లక్షుమయ్య పాల్గొన్నారు.

## సంక్షేమానికి ఓటేయండి : ఎమ్మెల్యే

**మైదుకూరు :** రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ఓటేసి మళ్లీ సిఎం చేసుకుందామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. మైదుకూరు మున్సిపాలిటీలోని లింగా లదిన్నెలో మంగళవారం రాత్రి వంద బిసి కుటుంబాల వారు టిడిపి నుంచి వైసిపిలో చేరాయి. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మునిసిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, సింగిల్ విండో చైర్మన్ మూల సుధాకర్ రెడ్డి, కేపీ లింగన్న, ఏవి సుబ్బా రెడ్డి, చొక్కం రమేష్, మహబూబ్ షరీఫ్, భరత్ కుమార్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మయ్య, మహేష్ యాదవ్ ట్రాక్టర్ గౌస్, గౌస్ పీర్, నాయబ్ రసూల్, గౌస్, ఇర్షాద్, గౌస్ లాజమ్ పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయిల వసూళ్లలో రాజీవద్దు : ఎస్ఇ

సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్ఇ రమణ

ప్రజాశక్తి-పుల్లంపేట

విద్యుత్ బకాయిల వసూళ్లలో రాజీవద్దని ఉమ్మడి జిల్లా విద్యుత్ ఎస్ఇ రమణ అన్నారు. బుధవారం మండల పరిధి లోని దళవాయిపల్లి 33/11 కె.వి సబ్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక లాంటివారని వ్యవసాయ రంగానికి ప్రధాన జీవనాధారం విద్యుత్ అని తెలిపారు. విద్యుత్ అధికారులు రైతుల సమస్యలపై స్పందించి సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ ఫీజులు వేయడం కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చడం వంటి తదితర పనులపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాల వలన కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని, మన అనుకున్న దాన్ని ఎంత జాగ్రత్తగా కాపాడుకుంటామో అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను లైన్లను తమ సొంత ఆస్తిలా భావించి ప్రతి అనుక్షణం కాపాడుకుంటూ సమస్థకు నష్టం వాటిల్లకుండా విధినిర్వహణ నిర్వహించాలని తెలిపారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా విద్యుత్తు పోయిన ప్రజలు భరించే స్థితిలో లేరు కాబట్టి విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. నీటి పథకాల కొత్త పనులను మరియు మరమ్మతులను అత్యధిక ప్రాధాన్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యంతోనే అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయని విద్యుత్ పనులు చేసేటప్పుడు భద్రతా నియమాలు పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా అధిక ఎత్తులో జరిగే ఉత్సవ ఊరేగింపు గురించి ముందస్తుగా విద్యుత్ అధికారులకు లేదా సిబ్బందికి తెలియజేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పొలాలకు విద్యుత్ కంచెను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం. తద్వారా అంతరాయాలు ఏర్పడటమే కాకుండా విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తాయని ప్రజలను చైతన్యవంతులు చేసి విద్యుత్ కంచెను నిర్మూలించాలని ఆదేశించారు. నిర్దేశించిన పోలింగ్ బూతుల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లను లైన్మెన్లు ముందస్తుగా మరమ్మతులు చేసుకొని అంతరాయం లేని నిరంతర విద్యుత్ అందించుటపై ప్రత్యేక దృష్టి సాదించాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి జవాబు దారి తనంతో పనిచేయాలంటే వారికి ముందుగా లక్ష్యాలను నిర్దేశించాలని అధికారులు ఆదేశించారు. ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృథా కాకూడదని సమస్త నెల రోజులు ముందు విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులకు ఇస్తుందని తెలియజేశారు. అధికారులు విద్యుత్ బకాయిల వసూళ్లలో రాజీవద్దని విద్యుత్ బకాయిల వసూలుపై దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ సౌర్యాన్ని అరికట్టండి వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది అధికారులు వారితో మమేకమై మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించి సమస్తపై ప్రజలలో సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎఇ రాజశేఖర్‌రెడ్డి, డిఇఇ సుబ్రమణ్యం, ఇఇ చంద్రశేఖర్, జెఇ కుమార్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఇఒను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట ఎంఇఒను సస్పెండ్ చేసి జీసస్ హైస్కూల్ అనుమతులు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. ప్రత్యేకతల పేరుతో వేసవి సెలవుల్లోనూ తరగతులు హైస్కూల్ ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చెంగయ్య మాట్లాడుతూ అన్ని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించగా పట్టణంలోని జీసస్ హైస్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక తరగతుల పేరిట విద్యార్థులకు పరీక్షలను నిర్వహిస్తున్నారన్నారు. ఆ పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సాయిరాం, సంతోష్, సురేష్ పాల్గొన్నారు.

## పేరు మార్చడమైనది

అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, పీలేరు గ్రామం సరోజిని దేవి వీధిలో కాపురముండు పఠాన్ ఆదంకాన్ కుమారుడు పఠాన్ లియాకత్ అలీ ఖాన్ అను నేను ఇదివరలో పై కనిన విధంగా పిలవబడుచు వుండినాను. ఇకపై పి.లియాకత్ అలీఖాన్, సన్/ఆఫ్ పి.ఆదంఖాన్‌గా మార్చడమైనది.


### IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA

**I.A.No.426 of 2023 in O.S. No.87 of 2023**

Between:
Rayavarapu Siva Mohan, Son of R. Gangulappa, aged about 61 years, Hindu, working as Head Master, Z.P.High School,Eguvapalle, Pendlimarri Mandal, resident of D.No. 45/413-1 Balaji Nagar, Chemmumiahpet, Kadapa City, and District.
...Petitioner/Plaintiff

Versus

G. Jagadesh Raju, Son of G. Venkata Rama Raju, aged about 38 years, Hindu, Business, D.No. 7/658, Mruthyunjayakunta, H/o Chinna Chowk, Kadapa City. ...Respondent/Defendant

**ప్రతివాది రెస్పాండెంటుకి నోటీసు**

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది రెస్పాండెంటు హాజరు నిమిత్తము తేదీ.21/06/2024 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

**యం. సురేష్ కుమార్**

అడ్వకేటు, కడప. సెల్: 9440673990

### IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA

**O.S. No.87 of 2023**

Between:
Rayavarapu Siva Mohan, Son of R. Gangulappa, aged about 61 years, Hindu, working as Head Master, Z.P.High School,Eguvapalle, Pendlimarri Mandal, resident of D.No. 45/413-1 Balaji Nagar, Chemmumiahpet, Kadapa City, and District.
...Plaintiff

Versus

G. Jagadesh Raju, Son of G. Venkata Rama Raju, aged about 38 years, Hindu, Business, D.No. 7/658, Mruthyunjayakunta, H/o Chinna Chowk, Kadapa City. ...Defendant

**ప్రతివాది డిఫెండెంటుకి నోటీసు**

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది డిఫెండెంటు హాజరు నిమిత్తము తేదీ.21/06/2024 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

**యం. సురేష్ కుమార్**

అడ్వకేటు, కడప. సెల్: 9440673990

### IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE :: KADAPA

**I.P.No. 12/2024**

Palem Masthan Valli, S/o Palem Masthan Valli, Muslim, aged about 33 years, Business, residing at D.No.2-7-258, Jandamanu Street, Pulivendula Town and Mandal, Kadapa City and District.
...Petitioner

Vs

1. Sorakaya Nararjuna S/o S.Ramaiah, Hindu, Residing at Door No.4-6-49, Y.S.Vijayamma Colony Pulivendula Town and Mandal, Kadapa City and District.
2. Sathupati Vijay, S/o S.Sreenivasulu, Hindu, residing at D.No.3-5-561, near RTC Bustand, Dhalakshmi Auto finance, Pulivendula Town and Mandal, Kadapa City and District.
3. Sathupati Nithya S/o S.Venkatesh, Hindu, residing at Door No.1-1-228, Gopivihar Street, Pulivendula Town and Mandal, Kadapa City and District.
4. Meda Prasad S/o M.Pullaiah, Residing at sapthagiri play wood shop,Opp Vinayaka Temple, Near Vasundharamma Hospital, Pulivendula Town and Mandal, Kadapa City and District.
...Respondents

**NOTICE**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్నటువంటి పిటిషనర్, పైన తెలిపిన రెస్పాండెంట్స్ అయినటువంటి లీ పై I.P.No.12/2024 దావా దాఖలు చేసియున్నాడు. పై దావా మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు 3.05.2024వ తేది వాయిదా ఉన్నది. కావున పైన తెలిపిన రెస్పాండెంట్స్ అందరూ స్వయంగా కాని, లేదా మీ తరపు న్యాయవాది గాని కోర్టు నందు హాజరు కాగలరు. అట్టు హాజరు కాని యెడల మహారాజశ్రీ కోర్టు వారిచే ఎక్సుపార్టీ కాగలరు.

**M.VINAY KUMAR**

పిటీషనరు తరపు న్యాయవాది, కడప.

సెల్: 6302509497.

### IN TH E COURT OF TH E HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT :: KADAPA.

**S.O.P.No. 01 of 2024**

Between:
1. Gajjala Vemanarayana Reddy, S/o. Late. G.lnna Reddy, age 63 years, Hindu, R/o. D.No.4/570, Super Bazar Road, Proddatur town, YSR District-516360.
2. Gajjala Jagan Mohan Reddy S/o. Late. G.lnna Reddy, age 56 years, Hindu, R/o. D.No.1-24, Gollalagudur Village, Vemula Mandal, YSR District-516390.
3. Gajjala Vasudeva Reddy S/o. G.Chinna Vema Reddy, age 54 years, Hindu, R/o. D.No.85, Gollalagudur Village, Vemula Mandal, YSR District-516390.
4. Gajjala Surya Narayana Reddy @ Surya vemanarayana Reddy S/o. G.Chinna Vema Reddy, age 59 years, Hindu, R/o. D.No.56, Gollalagudur Village, Vemula Mandal, YSR District-516390.
...Petitioners

And

Nil. ...Respondents

**NOTICE**

Whereas the petitioner filed the above petition before the Hon'ble Principal Senior Civil JUDGE, KADAPA to seeking to issue a Succession Certificate in respect of the Petition Schedule Property in favour of petitioners for withdrawing the amount and the same is posted for your appearance on 30-04- 2024 for calling objection from general public if any, therefore it is hereby directed to appear all of you appear before the Hon'ble Principal Senior Civil JUDGE, KADAPA on 30-04-2024 at 10:30 A.M in person or through your counsel, otherwise the petition may be decided in your absence.

//By Order of the Court//

**R.C.OBULA REDDY**

Advocate for the petitioner

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో నిర్వాహకులు

## ప్రాంగణ ఎంపికల్లో 12 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులోని ఎంజెఆర్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు 12 మందికి ప్రాంగణ ఎంపికలో ఉపాధి అవకాశం లభించిందని కళాశాల ఛైర్మన్ ఎంపి అవినాష్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక చిత్తూరు రోడ్డులోని ఎంజెఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో బుధవారం ధనుంజయ ఎంటర్‌ప్రైస్ లిమిటెడ్ సంస్థ హెచ్ఆర్ ధనుంజేయ ఆధ్వర్యంలో జరిగిన ప్రాంగణ ఎంపిక లకు 39 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో రాత పరీక్షకు 24 మంది అర్హత సాధించారని, గ్రూప్ డిస్కషన్, హెచ్ఆర్ ఇంటర్వ్యూల్లో 12 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు రూ.2,40,000 వార్షిక వేతనం అందుతుందని తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ అవినాష్ కుమార్ రెడ్డితో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ స్టాఫ్ చంద్రశేఖర్, వీణాగ్రేస్, ఆశ్రియా బాను, తస్మియా, మనోహర్ పాల్గొన్నారు.

## వైసిపి నుంచి పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చాపాడు : మండల పరిధిలోని కుచ్చుపాపలో వైసిపి నాయకులు బడుగు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ రోజురోజుకు టిడిపికి ఆదరణ పెరుగు తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం తధ్యమన్నారు. వైసిపి పాలనలో అరాచకాలు పెరిగాయన్నారు. అనంతరం టిడిపి మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు మేకల బాబు, గురివిరెడ్డి, వైవి.సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మందా శ్రీనివాసులు

## టిడిపిని వీడే ప్రసక్తే లేదు :'మందా'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తెలుగుదేశం పార్టీని వీడే ప్రసక్తే లేదని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలోనే ఉంటున్నానన్నారు. బ్రహ్మయ్య నుంచి మదన్మోహన్‌రెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డి వరకు ఎన్నికల్లో వారి విజయానికి విశేష కృషి చేశానని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 30 వేల దళిత ఓట్లను ప్రభావితం చేయగలిగే సత్తా తనకుందని తెలిపారు. గతంలోని నాయకులు తనకు ప్రచార బాధ్యతలు అప్పగించడం వలన అత్యధిక మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ తన శరీరంలో ఒక అంతర్భాగమైందన్నారు. ఏ శక్తులు తనను పార్టీ నుంచి దూరం చేయలేవన్నారు. తనకు ప్రచార బాధ్యతలు అప్పగిస్తే ఒక్క దళిత ఓటు కూడా పక్కకు పోకుండా చూడగలనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గొంటు సుబ్రహ్మణ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మినుకు ఆదయ్య, తాళారి కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా 'వెలుగు' 27వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె మండలం కోళ్ళ బైలు పంచాయతీ అమ్మచెరువుమిట్టలోని వెలుగు సంస్థలోని ప్రత్యేక పాఠశాల 27వ వార్షికోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించామని సెక్రటరీ ఉదయ్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఎంతో అట్టహాసంగా పిల్లలు, తల్లిదండ్రులు, పెద్దల మధ్య జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్పర్సన్ మనూజా పొల్గొని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. తరువాత వెలుగు ప్రత్యేక పాఠశాల కార్యకలాపాల గురించి ప్రిన్సిపల్ లీనా కుమారి, వృద్ధాశ్రమం గురించి సోషల్ వర్కర్ గీత, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి పాఠశాల విద్యార్థుల సాధించిన విజయాలను వివరించారు. మొదటగా సెక్రటరీ ఉదయ్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వెలుగు సంస్థ నిర్విరామంగా దివ్యాంగులకు, వృద్ధులకు అందిస్తున్న సేవ వెనుక ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది సేవలు వెల కట్టలేమని, తాను ఎప్పటికి రుణపడి ఉంటానని, ఇప్పుడు సొసైటీలో తనకిస్తున్నటువంటి గౌరవం వెనుక ఈ సిబ్బంది ఉన్నారని పేర్కొన్నారు. ట్రెజరర్ రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులకు అందరూ అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మెంబెర్ సుజాత మాట్లాడుతూ వెలుగులో భాగస్వామ్యం అవ్వడం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. మున్సిపల్ ఛైర్పర్సన్ మనూజా మాట్లాడుతూ వెలుగుకు రావడం చాల సంతోషంగా ఉందని, వెలుగు చిన్నారులకు గాని వృద్ధులకు గాని తన వంతు సహకారం ఉంటుందని, ఆధార్ కార్డులోని ఏదైనా మార్పులు చేర్పులు ఎవరికైనా అవసరం ఉన్నట్లయితే తాను ముందుండి చేయిస్తానని, మున్సిపాలిటీకి సంబంధించి మరికొన్ని చెత్తబుట్టలను ఏర్పాటు చేయిస్తానని పేర్కొన్నారు. యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో జరిగిన డాన్స్ కంపిటీషన్లో మూడవ స్థానం అందుకున్న వెలుగు చిన్నారులకు, డాన్స్ టీచర్లకు, వెలుగు సంస్థకు ట్రోఫీ, సర్టిఫికెట్లును మనూజా చేతుల మీదుగా అందజేశారు. చిన్నారుల యొక్క నృత్య ప్రదర్శన, నాటిక విచ్చేసినటువంటి వీక్షకులను అలరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం జెనరల్ సెక్రటరీ అన్నపూర్ణ, కౌన్సిలర్ రుబీనా, సభ్యులు మెంబెర్ సుజాత, చిన్నారులు, వృద్ధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మనూజా

నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

## మద్యం దుకాణాలపై ప్రత్యేక నిఘా

### - జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నోడల్ అధికారి చంద్ర నాయక్

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వ మద్యం దుకాణాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత రిజిస్టర్ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మద్యం నియంత్రణ కోసం జిల్లాలోని మద్యం డిపోతోపాటు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ జయసింహ, ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణ శాస్త్రి, పోలీస్ ఎస్ఐ గాయత్రి, జిఎస్‌టిఐ అధికారి హేమంత్ కుమార్, టీం సభ్యులు సుధాకర్, విజయ్, రెడ్డినాయక్ పాల్గొన్నారు.

## 29 నుంచి వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-మదనపల్లి

స్థానిక రెడ్డెప్ప నాయుడుకాలనీలోని శాఖా గ్రంథాలయంలో ఈ నెల 29 నుంచి జూన్ ఏడవ తేదీ వరకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి వసంతకుమారి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ పిల్లలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవలసినదిగా కోరారు. శిక్షణ కార్యక్రమాలు ఉదయం 8 నుండి 11 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్, మానవత విలువలు, యోగా, భరతనాట్యం తదితర అంశాలలో శిక్షణ ఇస్తామన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి వేసవి శిక్షణకు పంపవలసినదిగా కోరారు. ఈ శిక్షణకు జాయిన్ కావడానికి ఆసక్తి గల పిల్లలు తమ పేర్లు నమోదు చేసుకోవలసినదిగా తెలియజేసారు.

## ఒక్క అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా : 'మండిపల్లి'

ప్రజాశక్తి-రాయచోటి

ఒక్క అవకాశం ఇవండి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ రాయచోటి చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా నామినేషన్ ర్యాలీకి రావడం చూస్తుంటే గెలుపునకు ఢోకా లేదన్నారు. ఈ సారి ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే 30 వేల మెజార్టీతో గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎండ వేడిమిని ప్రజలు, కార్యకర్తలు లెక్క చేయకుండా తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు అని తెలిపారు. సైకో పాలన పోవాలి సైకిల్ రావాలని పిలుపునిచ్చారు. రాయచోటి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు తీసుకొని వస్తానని హామీ ఇచ్చారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆరు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ర్యాలీ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న రాంప్రసాద్‌రెడ్డి

# మేడేను జయప్రదం చేయండి

### - సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

ప్రజాశక్తి - ఓబులవారిపల్లి

మేడే సందర్భంగా మంగంపేటలో నిర్వహించే కార్య క్రమంలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సి. హెచ్. చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని మంగంపేటలో సిఐటియు కార్యకర్తల సమావేశం ఎం.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, కార్మికుల పోరాటం ద్వారా సాధించుకున్న 42 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించి, పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టం చేసిందని విమర్శించారు. వైసిపి, టిడిపి, ఎంపీల మద్దతుతో ఈ చట్టాలు పార్లమెంట్లో ఆమోదం పొందా యని తెలిపారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచుతూ కార్మిక వ్యతిరేక చట్టాన్ని తయారు చేశారని తెలిపారు. 8 గంటల పని కోసం ఐక్యంగా పోరాటం చేసి నిలబెట్టుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలను బిజెపి ప్రభుత్వం కారు చౌకగా అమ్మేస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని, ఇస్తానని మోడీ మోసం చేశారన్నారు. కనీస వేతన అమలు చేయకపోవడం, సమాన పనికి సమాన వేతనం, సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. సమావేశంలో ఎపిఎండిసి జెఎసి కన్వీనర్ రేకులకుంట వెంకటేష్, సిఐటియు ఉపాధ్యక్షులు మోడీ ప్రసాద్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగిపోగు పెంచలయ్య, మంగంపేట మైనింగ్ వర్కర్ యూనియన్ త్రివేణి అధ్యక్షులు పుల్లగంటి శ్రీనివాసులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.కేశవులు. గ్రామ సేవకుల సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం, ఎపి రైతు సంఘం మండల కన్వీనర్ హరి ప్రసాద్, సిఐటియు మండల సహాయ కార్యదర్శి దార్ల సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం తాత్కాలిక సిఐటియు మండల ప్రధాన కార్యదర్శిగా నాగిపోగు పెంచలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

# అశ్వవాహనంపై శ్రీకోదండరాముడు

కాళీయమర్దనాలంకారంలో కోదండరాముడు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజు బుధవారం రాత్రి స్వామివారు అశ్వవాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 7 గంటల నుంచి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం కాళీయమర్దనాలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది. భజన బృందాలు భజనలు, కోలాటాలు ఆడుతుండగా స్వామివారు పురవీధుల్లో విహరించారు. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటలకు స్నపన తిరుమంజనం వేడుకగా ప్రారంభమైంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేశారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, భక్తులు పాల్గొన్నారు.

**నేడు చక్రస్నానం :** శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు గురువారం ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**రేపు పుష్పయాగం :** శ్రీ కోదండరామస్వామి ఆలయంలో 10వ రోజు శుక్రవారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.

ఆకట్టుకున్న కేరళ డ్రమ్స్ వాయిద్యం

# విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

పాఠశాలలను మూసివేయిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లి

పట్టణంలో కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ అన్నారు. బుధవారం పట్టణంలో ఉన్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వం నిబంధన ఉల్లంఘిస్తున్న వాటిని మూసి వేయించి విద్యార్థులను ఇళ్లకు పంపించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఇఒ, డిఇఒ ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్నారు. ప్రధానంగా శ్రీసాయి విద్యానికేతన్ స్కూల్, ఎల్‌కెజి నుండి తొమ్మిదో తరగతి వరకు నడుపుతున్న శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీ, మాస్టర్ మైండ్స్, గౌతమ్, గ్లోబల్, వశిష్ఠ, దీక్ష, ఇంకా కొన్ని కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థలు 2024-25 పదో తరగతికి వెళుతున్న విద్యా ర్థులకు ఇప్పటి నుంచే సిలబస్ ప్రారంభించారన్నారు. తక్షణమే ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘిస్తూ నడుపుతున్న విద్యా సంస్థ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించి రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉం టుందని వాతావరణ శాఖ అవసరముంటేనే బయటకు రండి లేకుంటే రావద్దని పదేపదే చెప్పుంటే చిన్నపిల్లలని కూడా చూడకుండా ధనార్జనే ధ్యేయంగా విద్యా సంస్థలు విద్యార్థులను పాఠశాలలకు రావాలని చెప్తుతూ వారి స్వేచ్ఛను హరిస్తున్నా విద్యా సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేధింపులు అప్పా లన్నారు. వారిపై వేధింపులు మాత్రం ఆపడం లేదన్నారు. విద్యా సంస్థలపై చర్యలు తీసుకోకిని పక్షంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయబాబు, నవీన్, విష్ణు పాల్గొన్నారు.-

## నేడు మదనపల్లెకు సినీహీరో నిఖిల్ రాక

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 25, 26వ తేదీల్లో నిర్వహించే జాతీయ స్థాయిలో టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ కార్యక్రమానికి సినీ హీరో నిఖిల్, సింగర్లు వస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. 25వ తేదీన సినీహీరో నిఖిల్, ప్రముఖ మిమిక్రి ఆర్టిస్ట్ ఆర్.జె.సూర్య, 26వ తేదీన ప్రముఖ గాయకులు అర్జున్ విజయ్, సింధూజా శ్రీనివాసన్, ఎం.వర్ధక వస్తున్నారన్నారు. 26న పోటెల్, సీతారామ్ చిత్రాల టీంలు కళాశాలను సందర్శిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులను అలరించడానికి కళాశాల ప్రాంగణంలో నిర్వహి స్తున్న కార్యక్రమానికి ఇంజినీరింగ్, డిగ్రీ చదువు తున్న విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు.

హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి కృష్ణారావు, చమర్తి

## హెలిప్యాడ్ పనులు పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గురువారం రాజంపేటలో జరగనున్న ప్రజాగళం బహిరంగ సభకు విచ్చేయుచున్న టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌ల కోసం గాలివారిపల్లె వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను, మైదానాన్ని ఎస్‌పి బి.కృష్ణారావుతో కలిసి బుధవారం రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మో హన్‌రాజు పరిశీలించారు. అనంతరం చమర్తి విలేకరులతో మాట్లాడుతూ ప్రజాదళం బహి రంగ సభకు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### - అసెంబ్లీ అభ్యర్థి పవన్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లి

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మదనపల్లి ఆ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓటు వేసి వేయించి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశామన్నారు. అనంతరం మదనపల్లి కాంగ్రెస్ నేత, పీలేరు కన్వీనర్ ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధి చెందాలన్నా, దేశభవిష్యత్తు మారాలన్నా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి, కూటమి అభ్యర్థులు మోసపు వాగ్దానాలతో హామీలు గుప్పిస్తున్నారని చెప్పారు. ప్రజలు వాటిని నమ్మవద్దని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ పీరా, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పవన్‌కుమార్‌రెడ్డి